## ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం: ఎంఎల్ఎ

- ఆర్ఆర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కోసిగిలో ఉచిత మెగా వైద్య శిబిరం..
- అధిక సంఖ్యలో పాల్గొన్న రోగులు..పలు రోగాలను పరీక్షించిన వైద్యులు..




**కోసిగి, ఆగస్టు 27, ప్రభాతవార్త**
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ చూపి ఆరోగ్యంను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. మంగళవారం కోసిగిలోని మౌంట్ కార్మెల్ పాఠశాల ఆవరణంలో కర్నూలుకు చెందిన ఆర్ఆర్ ఆసుపత్రి సౌజన్యంతో ఫాదర్ బాలయేసు నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంకు ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జ్ మురళీ మోహన్‌రెడ్డితో కలసి ఆయన పాల్గొనా న్నరు.. కర్నూలులోని ప్రముఖ వైద్యశాల ఆర్ ఆర్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు రోహిత్, రాహుల్, రాఘవేంద్ర, సుగుణలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలను అందించారు..ఈ సందర్భంగా మౌంట్ కార్మెల్ పాఠశాల సుపీరియర్ ఫాదర్ జోజి మైఖేల్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వాలన చేసారు.. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు అంటారని, అందుకే మనిషికి సంపద కంటే ఆరోగ్యమే ముఖ్యమన్నారు.. ఇలాంటి ఆరోగ్యంను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి మనిషిపై ఉందనా న్నరు..ఎన్నో జబ్బులతో, వివిద రకాల రోగాలతో సతమతమవుతున్న వారికి ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందనా న్నరు.. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకువచ్చిన ఫాదర్ బాలయేసు, ఈ ప్రాంతంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన ఆర్ఆర్ ఆసుపత్రి వైద్యులు రోహిత్,రాహులు ఎంత అభినందనీయుల న్నారు.. మానవ సేవే మాధవ సేవ అనే రీతిలో

2లో

## ఫ్రీ హోల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దు.. అధికారులకు ఆదేశం

: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల,ఆగష్టు 27,ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఫ్రీ హోల్డ్ భూములను రిజస్ట్రేషన్ చేయవద్దని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు నిషేధిత ఆస్తుల జాబితాకు సంభంధించిన సెక్షన్ 22ఏ పరిధిలోకి వచ్చు అసైన్డ్ భూములు ప్రభుత్వ భూములు, దేవాలయ భూములకు సంభంధించి అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారసత్వం ప్రకారం సంక్రమించే ఇంటి స్థలాలు, ఇండ్లుమొదలైన వాటికి లింక్ దస్తావేజులు లేనప్పుడు మండల తహాసిల్దార్ లలేదా మండల అభివృద్ధి అధికారి వారిచే ధృవీకరణ పత్రం జారీ చేసే విధంగా ఆదేశాలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మజ, జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డి సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.



## ఆదర్శ జీవన విదానానికి 'గీతా సారంశమే' నాంది..!

: వేడుకల్లో పాల్గొన్ని ప్రసంగించిన ఎంఎల్ఏ కోట్ల సూర్య
: డోన్‌లో అంగరంగ వైభవంగా శ్రీక్రిష్ణాష్టమి ఉత్సవాలు
: పెద్దఎత్తున డోన్ పురవేదుల్లో యాదవుల ఉత్సవర్యాలీ
: చూపరులను ఆకట్టుకున్న కోట్ల శ్రీక్రిష్ణుడి వేషాధారణ



**డోన్, ఆగష్టు 27, ప్రభాతవార్త :**
మునుపెన్నడూ లేనివిదంగా నియోజకవర్గ కేంద్రమైన డోన్ పట్టణంలో ఈ ఏడాది శ్రీ క్రిష్ణ జయంతి ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. టిడిపి యాదవ సాధికారిక సంస్థ రాష్ట్ర అద్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్ ఆద్వర్యంలో నియోజకవర్గం లోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలనుంచి పెద్దఎత్తున తరలివచ్చిన యాదవుల ఆనందో త్సాహాల మద్య శ్రీక్రిష్ణుడి జయంతి ఉత్సవ సంబరాలు అంబరాన్నం టాయి. ఉత్సవ కార్యాక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి సైతం హాజరు కావడంతో ఈ ఏడాది ఉత్సవాలకు మరింత ప్రాధాన్యత చేకూరినట్లైంది. ముందుగా డోన్‌లోని పాతబస్టాండ్‌నుంచి ఐటిఐ సమీపంలోని శ్రీక్రిష్ణుడి మందిరంవరకు ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్ఏ కోట్ల సూర్య శ్రీ కృష్ణుడి వేషాధారణలో ర్యాలీలో కన్పించడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఉత్సవాల్లో పాల్గొన్న వారినుద్దేశించి కోట్ల సూర్య మాట్లాడుతూ మనిషి ఆదర్శంగా సమాజంలో జీవించాలంటే శ్రీక్రిష్ణుడి గీతా సారంశాన్ని అవపోషణ చేసుకోవాలన్నారు. ఎవరైతే గీతా సారాంశాన్ని అర్థం చేసుకుంటారో వారి జీవనం ఒక ఉన్నతమైన విలువలతో కూడినదిగా ఉంటుంద న్నారు. ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవ్చడం అలవాటు చేసుకోవాలని అందుల్లోని ఆదర్శలను ప్రస్తుత జీవన విదానానికి అనువదించుకుని సమాజానికి రోల్‌మోడల్‌గా నిలవాల న్నారు. యాదవులు విద్యాపరంగా, రాజకీయంగా ఎదగాలని కోరారు. అన్నిరంగాల్లోనూ యాదవులు రాణించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. పురవీదుల్లో జరిగిన ర్యాలీలో యాదవులతోపాటు నాగేశ్వరరావు యాదవ్ సైతం సంబరాల్లో చిందులు వేసారు. ఉత్సవాల్లో భాగంగా ఉట్టికొట్టడం, ఊయల, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను ఆనందోత్సాహాల మద్య నిర్వహించారు. నాగేశ్వరరావు యాదవ్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సుంకన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు వై లక్ష్మినారాయణ యాదవ్, టిడిపి మండల అద్యక్షులు వెంకటనాయునిపల్లి శ్రీనివాసులు, మద్దిలేటిస్వామి దేవస్థానం కమిటీ ఛైర్మన్ రామచంద్రుడు, ఉత్సవక మిటీ ప్రధాన నిర్వాహకులు జక్కసానికుంట్ల రఘు, వైకాపాకు చెందిన డోన్ జడ్పీటిసి రాజ్‌కు మార్, మల్కాపురం తిమ్మయ్య, అంబాపురం శ్రీనివాసులు, ప్యాపిలి రామ్మోహన్ యాదవ్, కోదండ రామయ్య, ప్రముఖ వ్యాపారవేత్త పామయ్య, బద్దల కోదండ రాము డు, అడ్వకేట్ బద్దల వెంకటేష్, ఎఎస్ఐ మురళీక్రిష్ణ, లెక్చరర్ ఊటకొండ ఆర్‌బి క్రిష్ణమూర్తి, సీసంగుంతల రంగస్వామి, సుబ్బు యాదవ్, బల్లుయాదవ్,వెంకటేశ్వర్లు, శేఖర్‌యాదవ్, ప్రకాష్, మల్లయ్య, టీచర్ రవి తదితర యాదవ సంఘీయులు పాల్గొన్నారు.







నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం..

## సజావుగా సాగేనా..?

- అధికార పార్టీలోనే రెండు వర్గాలు
- ఎం.పి. ఎమ్మెల్యే హాజరు అవుతారని ప్రచారం

**నందికొట్కూరు,ఆగష్టు 27,ప్రభాతవార్త:**
ప్రతి నెల పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలపై జరిగే మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 28న జరుగుతుందని అధికారులు ప్రకటిం చారు. అయితే సమావేశం సజావుగా సాగుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వైకాపా నుండి గెలిచిన మొత్తం కౌన్సిలర్లు పార్టీ అధికారం కోల్పోడంతో తమ రాజకీయ భవిషత్తు కోసం టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర వర్గం అంటు కొంత మంది మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి వర్గం అంటు రెండుగా విడిపోయారు. దీంతో మున్సిపల్‌పై మాది అధిపత్యం అంటే మాధి అనే స్థాయికి చేరు కుంది. ప్రతిపక్షాన్ని మరిపించేరీతిలో అధికార పార్టీ సభ్యులే వ్యవహారించ డంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. గత నెల అధికారులు లేక సమావేశం వాయిదా పడింది. బుధవారం మున్సి పల్ చైర్మన్ అధ్యక్షతన జరిగే సమా వేశం ఉత్కంఠంగా సాగే పరిస్థితులు కనపడుతున్నాయి. గత మున్సిపల్ సమావేశానికి తొలిసారిగా హాజరయిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న పనులపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వచ్చే సమావేశంలో అన్ని లెక్కలు తేలు స్తామని ఘాటుగా చెప్పడంతో ఏమి జరుగుతుందో అని అధికారులు ఆంధోళన చెందుతున్నారు. మున్సిపాల్టి



ఏర్పడి నప్పటి నుండి ఇప్పటి వరకు పార్లమెంట్ సభ్యులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదు. అయితే నేడు జరిగే సమావేశానికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి హాజరు అవుతారని చర్చించుకుంటు న్నారు. ఎం.పి. ఎమ్మెల్యే హాజరయితే అభివృద్ధికి బాటలు వేయవచ్చునని కొంత మంది, చైర్మన్‌పై బలాబలాలు చూపెందుకు వస్తే సమావేశం రసాబసాగా సాగే పరిస్థితులు ఏర్పడ వచ్చునని అంతేకాక అజెండా తీర్మా నాలు అమోదం పొందుతాయా లేదా నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ఇక్కడ పనిచేయలేము ప్రభుత్వం కల్పించిన బదిలీల ప్రక్రియలో త్వరగా వెళ్ళేందుకు సిబ్బంది తమ ప్రయత్నా లను ముమ్మురంగా చేసుకుంటున్నారు. బుధవారం జరిగే మున్సిపల్ సమా వేశంపై పాలకులు ఎవరి దగ్గర ఏమి మాట్లాడితే ఎలాంటి పరిస్థితులు వస్తాయో అని మౌనం వహిస్తున్నారు.

## అమ్మగారు.. ఫోన్‌లో మాట్లాడుతున్నారు..!

ష్..ష్..ష్..!

: గంటల తరబడి తహశీల్దార్ కార్యాలయం ముందు నిలబడుతున్న ఫిర్యాదు దారులు
: అధికార పార్టీ నాయకులు వచ్చినా.. పోర్త్ఎస్టేట్ రంగానికి చెందిన వారు వచ్చినా.. నో అనుమతి
: అమ్మ చెప్పిన్నప్పుడే పనులు చేయించుకోవాలి

**ఆత్మకూరు, ఆగష్టు27,ప్రభాతవార్త:**
అమ్మ సంతకం కావాలంటే గంటల తరబడి కార్యాలయం ముందు నిలబడాల్సిందే.. లేకపోతే ఫైల్ ముందుకు కదిలే పరిస్థితే ఉండదు. అమ్మగారు ఫోన్‌లో మాట్లాడుతు న్నారు.. ష్.ష్.ష్.. అంటూ చెబు తున్న రెవెన్యూ సిబ్బంది తీరుపై ఫిర్యాదు దారులు అగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు తహశీ ల్దార్ కార్యాలయంలో దాదాపుగా అరగంట సమయం వరకు అమ్మగారి అనుమతి కోసం ఫిర్యాదు దారులు వేచి చూశారు. చివరకు లోపల చూస్తే ఆఫిసు ఫోన్‌ల కుటుంబ సమస్యల ఫోన్‌ల అనే విషయం ఎవరికి తెలియదు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా కార్యాలయంకు వచ్చే ఫిర్యాదులను చిన్న చూపు చూడడం ఇదే మరి. అధికార పార్టీ నాయకులు వచ్చిన, ఫోర్త్ఎస్టేట్ రంగానికి చెందిన వ్యక్తులు వచ్చిన వేచి ఉండాల్సిందే. అమ్మ అనుమతి లేనిది ఆఫిసులో అడుగు పెట్టె పరిస్థితి లేదంటూ రెవెన్యూశాఖలో కొందరు గుస గుసలు మొదలు పెట్టారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా పనిచేస్తున్న ఫోర్త్ఎస్టేట్ రంగానికి చెందిన వ్యవస్థనే ఈ రోజులో చులకన బావన చూస్తున్న అధికారులకు మరో చేదు అనుభవం ఎదురైందని చెప్పవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యుశాఖలో జరుగుతున్న బదిలీల విషయం మాట్లాడేందుకు అమ్మగారి అనుమతి కోసం వెళ్లితే గంటల తరబడి బయటనే కాలయాపన చేసే విదంగా అడ్డుకుంటున్నారు. ఏవైన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్దామని వెళ్లితే ప్రభుత్వ కార్యాలయాలో అధికారుల సమయం అంతా సెల్‌పోన్‌లకే కేటాయించడం మరో విశేషం. ముఖ్యంగా రెవెన్యూశాఖలో రైతుల సమస్యలు, విద్యార్థుల కుల ధృవీ



కరణ పత్రాలు, ఇతర సమస్యలపై విఆర్ఓలను అడిగేందుకు వెళ్లాలం టేనే ఫిర్యాదు దారులు ఫైల్ ముందుకు కదలడం లేదని వాపోతున్నారు. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ కార్యాలయాలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సమయపాలన పాటించి అమ్మగారి ఫోన్ మాట్లాడే సమయం విర మించుకుంటే కాస్తా ప్రజా సమస్య లపై ముందుకు వెళ్లనున్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతూ కార్యాలయాల చుట్టు ప్రజలను తిప్పుకోకుండా తక్షణమే పరిష్కారం చేసే విదంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పలువురు బాధిత పిర్యాదుదారులు తెలుపుతున్నారు.
ఈ విషయంపై ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధికను ప్రభాతవార్త వివరణ కోరగా..
తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించే సమయంలో ఫిర్యాదుదారులు వస్తే గౌరవ ప్రదంగా స్వీకరిస్తామని ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక మంగళ వారం ప్రభాతవార్తతో చరవాణి ద్వారా మాట్లాడారు... జిల్లా ఉన్నతాధికారులు ఫోన్లో మాట్లాడే సమయంలో ఫిర్యాదుదారులను అడ్డుకున్న విషయం నా దృష్టికి రాలేదు ఇలాంటి విషయాలు మళ్లీ పునరుద్ధారణ కాకుండా ప్రత్యేక చొరవ తీసుకుంటామని చెప్పారు



## నేర నియంత్రణకు కృషి చేయాలి

- దొంగలించబడ్డ ప్రాపర్టీలు రికవరీ చేసి... బాధితులకు న్యాయం చేయాలి
- కేసుల దర్యాప్తులు త్వరగా పూర్తిచేయాలి : జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కర్నూలు, ఆగష్టు 27, ప్రభాతవార్త:**
నేర నియంత్రణకు కృషిచేయాలని, దొంగలించబడ్డ ప్రాపర్టీలు రికవరీ చేసి బాధితులకు త్వరగా న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. ఈసందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈసందర భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్షించారు. పోలీస్ న్యాయశాఖలు కలిసి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తులను త్వరితగతిన పూర్తిచేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి పలు సలహాలు సూచనలు చేశారు. పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదకరంగా వ్యవహారించాలన్నారు. ఎస్ఐ ఆ పై స్థాయి అధికారులు బాధితులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. నేరాల నివారణకు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వినాయక చవితి, దసరా వంటి పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద సిసి కెమెరాలు, కాపాల ఒకరు వుండే విధంగా వినాయక విగ్రహాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాల న్నారు. అసాంఘీక కార్యక్రమాలపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల పట్ల జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేసి బాధితులకు న్యాయం జరిగేలా చేయాల న్నారు. సిసిటిఎన్ఎస్ గురించి అందరు తెలుసుకోవాల న్నారు. సిసిటిఎన్ఎస్‌లో కేసులు వివరాలను ఎప్పటి కప్పుడు అప్డేట్ చేయాలన్నారు. అత్యవసర, విపత్కర పరిస్థితులలో మానవత్వంతో స్పందించి ఆదుకొని ప్రజల మన్ననలు పొందాలన్నారు. గాజులదిన్నె చెరువులో ఐరన్ బండ గంజిహాళ్ళి గ్రామ రైతులు చెరువు నీటిలో చిక్కుకున్న 32 మంది ప్రజల ప్రాణాలు కాపాడిన గోనెగండ్ల పోలీసులను అభినందించారు. ఈసందర్భంగా సిఐ ఏ గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ డి శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లుకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈనేర సమీక్ష సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లిఖార్జున రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, డిఎస్పీలు, జె బాబు ప్రసాద్, కె శ్రీనివాసచారి, వెంకటరామయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

**ఆళ్లగడ్డ, ఆగష్టు 27, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా కృషిచేస్తు త్వరలో 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. మంగళవారం పట్టణంలోని సిహెచ్‌సి ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత హాస్పిటల్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2019 వరుకు టిడిపి ప్రభుత్వంలో మేం హాస్పిటల్ డెవలప్‌మెంట్‌కు రూ. 5 లక్షలు ప్రభుత్వం తరుపున అందించేవాళ్ళమన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సంవత్సరానికి రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చే వారని ఆది కూడ కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే ఇచ్చారన్నారు. వైసీపీ నేతలు ఆళ్లగడ్డకు 50 పడకల ఆసుపత్రి తెచ్చామని గొప్పలుచెప్పుకుంటారు కానీ కేవలం ఆసుపత్రి ముందు భాగం మాత్రం డెవలప్‌మెంట్‌చేసి వెనుక భాగం అలాగే వదిలేశారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలోనే ఆసుపత్రిని అన్నివిధాల అభివృద్ధి చేస్తామని ఆమె హామి ఇచ్చారు. అలాగే ఆళ్లగడ్డ ప్రజలకు కానీ, వ్యాపారస్థులకు గానీ ఏవరైనా మా పేర్లుచెప్పి బెదిరిస్తే మా దృష్టికి తీసుకురావాలని ఆది ఏవరైనా సహించమని చెప్పారు. సామాన్య ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నానో అధికారం వచ్చిన తరువాత కూడ నేను అలానే ఉన్నానని తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని వేళలు ప్రజలకు అందుబాటులో ఉండాలని డాక్టర్లకు ఆమె సూచించారు. సమావేశంలో సూపరింటెండెంట్ డా.సుజాత, ఆరోగ్య విస్తరణాధికారి దస్తగిరిరెడ్డి, ఎంపీడిఓ మహబూబ్ ఖాన్, మున్సిపల్ కమిషనరు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ మొక్క జొన్న విత్తనాలతో.. నిండా మునిగిన మంచాలకట్ట రైతులు

: కలెక్టరు గారు న్యాయం చేయండి

**నంద్యాల, అగస్టు 27, ప్రభాతవార్త్రప్రతినిధి**
దేశానికి వెన్నె ముఖ రైతులు అలాంటి రైతులు విత్తనాల,కొనుగోలు నుండి వాటిని శ్రమటోర్చి పండించిన పదప గిట్టుగ ధర లేక దళారుల చేతిలో మోసోతున్నారు.రైతులకు నాన్యమైన విత్తనాలు సరఫరా చేస్తామని అదికారులను తమబుట్టలో వేసుకుని రైతులకు నావిరకము విత్తనాలు ఇచ్చి వారిని నిలువునా ముంచుతున్నారు. చేసేది లేక వారు అత్మహత్యలు చేసుకునే స్థాయి తెస్తున్నది నకిలీ విత్తనదారులే అనడానాకి మంచలకట్ట రైతులు మోస పోయిన తీరు నిదర్శణము.వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా గడివేమలు మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన రైతులు నందికోట్కూరులో ఉన్న విత్తనాల షాపులో మొక్కజొన్న విత్తనాలను కొనుగోలు చేసి రెండు మాసాల క్రితము సాగు చేశారు అయితే విత్తనాలు బాగానే మొలకెత్తాయి. అలాగే పెరుగదల కూడా రైతులు అశించిన విదముగా పెరిగింది. తీరీ పంట పండిన పిదప కుంకులను8 చూస్తే మొత్తం నకిలీలుగా తేలాయి. గ్రామానికి చెందిన కొందరు రైతులు 10 ఎకరాల్లో మొక్క జొన్న పంటను సాగు చేశారు ఎకరాకు 35 కి ్వంటాళ్లు దిగుబడి వస్తుందని విత్తనాల వ్యాపారులు నమ్మబలికారని చెప్పారు.దీనితో ఎకరానికి రూ 30వేల నుండి 40వేల వరకు పెట్టుబడి పెట్టిసాగు చేశామని రైతులు అంటున్నారు. తీరీ పంట చేతికి వచ్చే సరికి 5క్వింటాళ్ల నుండి 10 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చిందని వాపోయారు. దానికి తోడు పండిన పంటల్లో కుంకుల్లో గింజలు అరకొరగా ఉన్నాయి చెప్పారు. దీనితో అ విత్తనాలు నకిలీలుగా తేలిందని చెప్పారు.రైతులు శ్రీనివాసులు ,రంగస్వామిలు మాట్లాడుతూ తాము నందికోట్కూరులో ఉన్న పల్లవీ స్పీడ్సులు విత్తనాలు 5106 రకము కొనుగోలు చేశామని చెప్పారు. తాము పంటను సాగు చేయడానికి దాదాపు 3లక్షలనుండి 5లక్షలు వరకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని చెప్పారు. తీరా కుంకులు చూస్తే కొన్ని అరకొరగా, మరికొన్ని అసలు గింజలే లేకుండా ఉన్నాయని వాపోయారు.ఈ విషయాన్ని కలెక్టరు వివరించాలని రావడము జరిగిందని చెప్పారు. కావున కలెక్టరు గారు మాకు న్యాయం జరిపించాలని కోరారు.





# సాదారణ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలకు పరిష్కారం

**: పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా**
**: అత్యావసర పరిస్థితులో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం**
**: పురపాలక సంఘం కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్**

**ఆత్మకూరు,ఆగస్టు27,ప్రభాతవార్త:** పురపాలక సంఘంలో ప్రజా సమస్యలపై ప్రతినెల కౌన్సిల్ సాదారణ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆత్మకూరు పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, పురపాలక సంఘం కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతనంలో 15అంశాలపై కౌన్సిల్ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో అత్యావసర పరిస్థితులో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ప్రధానమైన అంశాలను అజెండాలను కౌన్సిలరుల ముందర తీర్మాణం ప్రవేశ పెట్టారు. వర్షాకాలంలో పలు వార్డులలో రహదారుల మరమ్మత్తులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీల ప్రజలకు, బిలుకు, మట్టి పనులు చేపట్టడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపునీరు నిలచి డ్రైనేజి కాల్వలు లేని చోట ఆయిల్ ఇంజన్లతో నీటిని తోడుతున్నామని సూచించారు. పలు అంశాలపై పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా పురపాలక శాఖ కౌన్సిలర్లు ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, వార్డు కౌన్సిలర్లు సుల్తాన్, రంగస్వామి, బోయ పార్వతమ్మ, హరి, మున్సిపల్ సీనియర్ అకౌంటెంట్ రాంప్రసాద్, ఇంజనీరింగ్ విబాగం ఏఈ బాష, కోఆప్షన్ సభ్యులు శకునాల తిరుపతయ్య, తదితరులు పాల్గోన్నారు.



# ఆరోగ్యం పట్ల శ్రద్ద అవసరం: ఎంఎల్ఎ

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇలాంటి ఉచిత వైద్యం అందించి రోగులకుసాయం చేసేవారే దేవుళ్లతో సమానమన్నారు..ఇక పేద ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఈ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగాఆయా రోగాలకు సంబందించిన ఆపరేషన్లు చేసేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు..అలాగే డాక్టర్ వైఎస్. రాజశేఖర్రెడ్డిప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది వైద్య సేవలను పొందారని, ప్రస్తుతం ఎన్టిఆర్ వైద్య సేవలను కూడా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు..ఈ సందర్బంగా ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఉచితంగా వైద్య పరీక్షలను చేసుకున్నారు..ఈ సందర్బంగా వైద్య శిబిరం గురించి ఫాదర్ బాలయేసు మాట్లాడుతూ కోసిగి మండలంకు చెందిన తాను కోసిగి ప్రజలకుసేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనా న్రరు..ఈ శిబిరానికి వేల మందిరావడంతో పాటు విశేష స్పందన రావడం ఎంతో హర్షనీయమన్నారు.. అనంతరం కర్నూలు నుండి వచ్చిన ప్రముఖ వైద్యులనుఎంఎల్ఎ బాలనాగిరెడ్డి దుశ్శాలవలు, పూల మాలలతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, వైకాపామండల అధ్యక్షులు బెట్టన్న గౌడ్, అర్లబండ సహకార సొసైటి అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఫాదర్ కేడి జోసెఫ్, కర్నూలుకు చెందిన కృష్ణారెడ్డి, మహంతేష్స్వామి, నాడిగేని నాగరాజు, బుల్లి నరసింహులు, జగదీష్స్వామి, దొడ్డి మల్లికార్జునగౌడ్,మాజీ జెడ్పిటీసీ మంగమ్మ, దొడ్డి నరసన్న, అకాష్రెడ్డి, వందగల్లు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా స్థాయి క్రీడల్లో ఆత్మకూరు క్రీడాకారులకు బహుమతులు



**ఆత్మకూరు,ఆగస్టు27,ప్రభాతవార్త:** హకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్బంగా నంద్యాల జిల్లా క్రీడాశాఖ ఆద్వర్యంలో నిర్వహించిన క్రీడలో ఆత్మకూరు కేవికే స్టేడియం తరపున పాల్గొన్న ఇరు జట్లకు రెండు బహుమతులు రావడం గర్వించదగ్గ విషయమని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆత్మకూరు తరపున క్రీడలో పాల్గోని ఖోఖో జట్టు విన్నర్స్గా, వాలీబాల్ జట్టుకు రన్నర్సగా నిలిచాయన్నారు. ఈనెల 29వతేదిన గెలుపొందిన ఇరు జట్లకు నంద్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని జిల్లా క్రీడా శాఖాధికారి ఎంఎన్వి.రాజు తెలిపారన్నారు. యువత చదువుతో పాటు క్రీడలో ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈనెల 29 జాతీయ క్రీడా దినోత్సవం సందర్బంగా పట్టణంలోని కేవికే స్టేడియం నుంచి క్రీడా ర్యాలీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల, కళాశాల యాజమాన్యలు విద్యార్థులతో సహా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసర్ నూర్బేగ్, సీనియర్ క్రీడాకారుడు ఆసిప్ బేగ్, జబివుల్లా, కలాం, అన్సర్, జావీద్, మహెబుబ్ తదితరులు పాల్గోన్నారు.

# ఎయిడ్స్,సుఖవ్యాదులపై జాగ్రత్తగా ఉండండి



**నంద్యాల హస్పటల్, ఆగస్టు 27,ప్రభాతవార్త**

ఎయిడ్స్ సుఖవ్యాదులపై గ్రామాలోని ప్రజలు అవగాణ పెంచుకుని జాగ్రత్తగ ఉండాలని డాక్టరు మల్లికార్జునరెడ్డి కోరారు.ఎపి ఎయిడ్స్ నియంత్రన మండలి అదేవాల మేరకు చైల్డుఫండ్ లింక్ వర్కుర్సు అద్వర్యంలో గోస్పాడు మండలంలోని నాగులవరము ఎయిడ్స్,సుఖవ్యాదులపై అవగాహణ కార్యక్రమంల నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టరు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాది పట్ల వలస కూలీలు మరియు హమాలీ వర్కుర్సుకు హెచ్ఐవిపట్ట కలిగి ఉండాలనిచెప్పారు. దినాతో అవి దరిక చేరకుండా ఉంటాయని చెప్పారు. చికిత్స కన్నా నివారన మంచిదని తెలిపారు. హెచ్ఐవి కేవలము అరక్షిత లైంగిక సంపర్కాలు హెచ్ఐవి ఉన్న గర్బణీ నుండి పుట్టబోవు బిడ్డకు హెచ్ఐవిలో కలుషితమైన సూదులు పిరంజీలు పరిక్షింపబడని రక్తం ద్వారా మాత్రమే సంక్రమించమే అవకాశము ఉందని చెప్పారు.

# నేడు యాగంటిలో వేలంపాటలు

**బనగానపల్లె, ఆగస్టు27, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో 28వ తేది బుధవారం ఉదయం 10గంటలకు వేలంపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్రెడ్డి మంగళవారం తెలిపారు. దేవస్థానంలో కొబ్బరికాయలు, పండ్లు, బొమ్మలు, ఐస్క్రీమ్ అమ్ముకొనే హక్కులతోపాటు తలనీలాలు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు కొరకు సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలాలను దేవాదాయ అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఆసక్తి కలవారు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చునని ఇతర వివరాల కొరకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఈవో తెలియజేశారు.

# కన్నుల పండువగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు

**– శ్రీకృష్ణ జయంతి వేడుకల్లో పాల్గొన్న వీరభద్ర గౌడ్, వైకుంతం జ్యోతి**

**ఆలూరు రూరల్, ఆగస్టు27, ప్రభాతవార్త:** ఆలూరు మండల పరిధిలోని మొలగవెల్లి గ్రామంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. మంగళవారం ఉదయం స్వామి వారికి గోపూజా, కుంకుమార్చన, మహా మంగళహారతులు ఇచ్చి నైవేద్యాలతో భక్తులకు ప్రసాదాలు అందించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి ఆలూరు టీడీపీ నాయకులు వీరభద్ర గౌడ్, మహిళా నాయకురాలు వైకుంతం జ్యోతి గ్రామానికి చేరుకుని శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన గాజుల ఉమాకాంత్ కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు స్వామి వారి దేవాలయ నిర్మాణానికి చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు సర్వత్రాయమి అని ప్రపంచంలో అందరి కష్టసుఖాలు ఆయనకు తెలుసునన్నారు. కలియుగంలో అధర్మం ఎప్పుడు మితిమీరుతుందో అప్పుడు అవతారస్తానని చెప్పాడని ఆయన బోధించిన గీతా సారాంశం నుండి మానువుడు ఎలా జీవించాలో చక్కగా తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రంగస్వామి యాదవ్, రామనాథ్ యాదవ్, అశోక్, నరసన్న తదితరులు పాల్గొన్నారు.



# సారా విక్రేత అరెస్ట్

**బేతంచెర్ల, ఆగస్టు27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సీతారామాపురం గ్రామానికి చెందిన గద్దల మాదన్న అనే వ్యక్తి సారా విక్రయిస్తుండగా అరెస్ట్ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ మాసుంబాషా మంగళవారం తెలిపారు. సమాచారం మేరకు మాదన్న గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్నాడని తెలిసి దాడి చేసి అతన్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు.

# నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న డిగ్రీ కళాశాల పై చర్యలు తీసుకోకపోవడానికి కారణమేమిటీ

**– రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు**
**– యూజీసీ నిబంధనలకు విరుద్దంగా కళాశాల ప్రాంగణంలో ఎరువుల షాపులు, గోడౌన్ల ఏర్పాటు**

**ఆలూరు రూరల్, ఆగస్టు27, ప్రభాతవార్త:** ఆలూరులో రాఘవేంద్ర డిగ్రీ కళాశాల నిబంధనలకు విరుద్దంగా యూజీసీ నిబంధనల ప్రకారం కళాశాలకు ఆట స్థలం ఉండాలి. కాని కళాశాలకు దగ్గరల్లో ఎక్కడ ఆట స్థలం లేదు. కేవలం అనుమతి పత్రాల్లో మాత్రం ఉంటుంది. అదే విధంగా విద్యార్థిని, విద్యార్థుల నిష్పత్తి ప్రకారం మరుగుదొడ్లు ఉండాలి అవి కూడా సరిగాలేవు. అదే విధంగా కార్మిక చట్టాలను అనుసరించి యూజీసీ నిబంధలను అనుసరించి కళాశాలలో పనిచేసే సిబ్బందికి కనీసం వేతనం ఇవ్వాలి. వారికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కలి ్పంచి సిబ్బంది యొక్క జీతం నేరుగా వారి అకౌంట్లో జమ చేయాలి. ఇందులో ఏవి కూడా కళాశాల యాజమాన్యం పాటించడంలేదు. అధికారులు మాత్రం ఇన్స్పెక్షన్ టైమ్లో వచ్చి తూతూ మంత్రంగా ముడుపులు తీసుకుని వెళ్లిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు అవినీతికి పాల్పడకపోతే ఎందుకు యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలను నడుపుతున్నారు. ఒక డిగ్రీ కళాశాలను నడపడానికి కావాల్సిన సౌకర్యాలన్ని కేవలం కాగితాల్లో ఉంటాయి తప్ప ఫీల్డ్లో ఉండవు. ఎరువుల షాప్లు, గోడౌన్లు ఉండడం వల్ల మరియు సెల్టవర్ ఉండడం వల్ల రేడియేషన్ వల్ల విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎరువుల లోడ్ వచ్చినప్పుడు విద్యార్థులు మరుగుదొడ్లకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని విద్యార్థి సంఘాలు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడం బట్టి చూస్తే అధికారుల అవినీతి ఎంత ఉందో తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాల పై చర్యలు తీసుకుంటారో లేదో లేదా అవినీతిని కొనసాగిస్తారో చూడాలి.



# సెప్టెంబర్ 20 నుంచి ఇంటింటి సర్వే చేయండి

**– పగడ్బందీగా ఇంటింటి సర్వే చేయాలి – తహసీల్దార్ విద్యాసాగర్**

**గడివేముల, ఆగస్టు27, ప్రభాతవార్త;** సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు చేపట్టే ఇంటింటి సర్వేను పగడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ విద్యాసాగర్ ఆదేశించారు. మండలకేంద్రమైన గడివేముల లోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలస్థాయి బీఎల్వోలు, సూపర్వైజర్లతో తహసీల్దార్ విద్యాసాగర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సమ్మరీ రివిజన్లో భాగంగా ఓటర్ వెరిఫికేషన్కు సంబంధించి సెప్టెంబర్ 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేయాలన్నారు. అందులో వచ్చిన ఫామ్ 6, 7, 8 అప్లికేషన్స్ అన్నింటినీ జాగ్రత్తగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గురునాథం, ఆర్ఐ ఎల్లసుబ్బయ్య, మండలస్థాయి బీఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# సెప్టెంబరు 15 వతేదిలోపు ఈకేవైసీ రైతులు చేయించుకోవాలి-ఏడీప

**-పత్తి పంట,వరి పంటలను పరిశీలిస్తున్న -ఏడీప**
**-వేముగోడులో వైష్ణవి ట్రేడర్ షాప్ను తనిఖీ చేసిన-ఏడీప**

**గోనెగండ్ల ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేముగోడు,పుట్టపాశం గ్రామాలలో రైతు సేవకేంద్రాలను ఏడీప మహమ్మద్ ఖాద్రీ,గోనెగండ్ల ఏవో హేమలత సందర్శించారు.అలాగే పత్తి పంట,వరి పంటలను పరిశీలించి రైతులకు పంటలపై సూచనాలు చేశారు.ఈ సందర్బంగా ఏడీప మహమ్మద్ ఖాద్రీ,ఏవో హేమలత మాట్లాడుతూ సెప్టెంబరు నెల 15వ తేదిలోపు పంట నమోదు చేసుకోవాలని ఆయా గ్రామాల రైతులకు కోరారు.ఈకేవైసి చేసుకుంటే పంట నష్ట పరిహారం,క్రాప్ ఇన్సూరెన్స్ వర్తిస్తాయని వారు తెలిపారు.అలాగే వేముగోడు గ్రామంలోని వైష్ణవి ట్రేడర్ ఫర్టిలైజర్ షాప్ని ఆస్మిక తనిఖీ చేశారు.తనిఖీలో బాగంగా రైతులందరు తీసుకున్న మందులకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలన్నారు.అలాగే ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువగా అమ్మకూడదని స్టాక్ బోర్డు ప్రతిరోజు అప్డేట్ చేయాలని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సత్తార్,లక్ష్మన్న,గ్రామ ఉద్యానవన సహాయకులు జాకీర్,రైతులు పాల్గొన్నారు.



# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసన్స్ రద్దు చేస్తాం

**కోడుమూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో ఉన్న ఎరువుల డీలర్లు రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే వారి లైసన్స్లను రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి ఎన్.రవిప్రకాష్ హెచ్చరించారు. సోమవారం స్థానిక గణేష్ అగ్రో ఎంటర్ప్రైజెస్,శ్రీ లక్ష్మీఫర్టిలైజర్స్ దుఖాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుఖాణంలో ఇటీవల కాలం నుంచి రైతులకు విక్రయించిన ఎరువుల స్టాక్స్ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎమ్మార్పీ రేట్లకే ఎరువులను విక్రయించాలని సూచించారు.

పంట కోతల ప్రయోగాలపై అవగాహన : పంట కోతల ప్రయోగాలపై వ్యవసాయ అధికారి రవిప్రకాష్ స్థానిక వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్టాటికల్ ఆఫీసర్ రఘువీర్,ఎఈఓలు బాలక్రిష్ణ,తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.



# 156రకాల ఔషదాలపై కేంద్రము నిషేదము

**నంద్యాల, ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి**

రోగులకు ముప్పు తెచ్చే ప్రమాదము ఉందనే అనుమానాలున్న 156 ఔషదాలపై కేంద్ర ప్రభుత్వం నిషేదాన్ని విదించింది. జ్వరాలు నొప్పులు, అలర్జిలకు రెండు మూడు ఔషదాలను కలిపి వాడే మందులని ్న కాంబినెషన్ డ్రగ ్స అంటారు. ఎసెక్లోఫెనాక్ 500 ఎంజీ–పారాసెటమాల 125 ఎంజీ, మెఫెనమిక్ యాసిడ్ –పారాపెటమాల్ ఇంజెక్షన్, సిట్రిఒజెన్ హెచ్సీఎల పారాసెటమాల్ ఫినైలెఫ్రైన్ హెచ్సీఎల తదితర కాంబిపెషనులు నిషేదించిన ఔషదాల్లో ఉన్నాయి.



# చట్టాలు ఎన్ని ఉన్నా మహిళలకు రక్షణేది

**– ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి**




**బేతంచెర్ల, ఆగస్టు27, ప్రభాతవార్త:** దేశంలో మహిళల రక్షణకంటూ పుట్టగొడుగుల్లా చట్టాలు పుట్టుకొచ్చిన మహిళలకు రక్షణ ఏది అన్న విధంగా పశ్చిమబెంగాల్లోని కోల్కతాలో ట్రైనీ వైద్యురాలి పై హత్యాచారం జరిగిన ఘటన నిదర్శనమన్నారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే శిక్షించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, వైద్యులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు యన్నా ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన హత్యాచారానికి పాల్పడిన వారిని శిక్షించాలని విద్యార్థులచే నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పూవ్ వాంట్ జస్టిస్ అంటూ ర్యాలీగా బస్టాండ్కు చేరుకుని మానవహారంగా ఏర్పడ్డారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, స్థానిక ప్రభుత్వ వైద్యులు అలీమ్ మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకి మహిళలు, బాలికల పై హత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు ఎన్ని ఉన్నా వాటి అమలులో జాప్యం జరగడంతో కామాంధులు నిర్భయంగా హత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. రోజు హత్యాచారాలు జరుగుతున్నా కామాంధుల పాలిట పెద్ద పెద్ద అభయాస్తలు ఉండడం వారి పై సరైన చర్యలు తీసుకోకపోవడమే పెట్రేగిపోతున్న దుండగుల శాతం పెరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళల పట్ల ప్రత్యేక చట్టాలు తేవడంతోపాటు వాటిని అమలుచేసి నిందితుల వెనుక ఎంత పెద్దవారు ఉన్నా శిక్షలు కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రదీప్, భాస్కర్, ఇద్రూస్బాషా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖలీల్ బాషా మృతి చాలా బాధాకరం

**– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లెరూరల్, ఆగస్టు27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని లాల్ మజీద్ కాలనీకి చెందిన షేక్ ఖలీల్ బాషా(57) మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మంగళవారం సాయంకాలం వారి నివాసానికి వెళ్లి ఖలీల్ బాషా భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఖలీల్ బాషాతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి గుర్తు చేసుకున్నారు. బీసీ రాజారెడ్డి వెంట టిప్టాప్ కలాం, కారె ్పంటర్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.



# మట్టి విగ్రహాలను ప్రోత్సహించిన నూతన గణేష్ ఉత్సవ కమిటీ

**– పర్యావరణాన్ని పరిరక్షిద్దాం – గౌరవ సలహాదారులు టంగటూరు శీనయ్య**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు27, ప్రభాతవార్త:**

గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్ల పై ప్రత్యేక నిఘా ఉంచి అన్ని శాఖల అధికారులను కలుపుకుని విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరు శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఉత్సవ కమిటీ వారు పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణ మరియు మండలంలోని గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించే హిందు బంధవులందరికి సెప్టెంబర్ నెల 7వ తేదిన శనివారం వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలన్నారు. ఈ మేరకు గ్రామాల్లో మూడు రోజులపాటు శ్రీస్వామివారికి పూజా కార్యక్రమాల అనంతరం సెప్టెంబర్ 9వ తేది సోమవారం రోజున మీ గ్రామాల్లో అందుబాటులో గల చెరువుల్లో నిమజ్జనం చేయాల్సిందిగా కమిటీ సభ్యులు కోరారు. అలాగే బనగానపల్లె పట్టణంలో ఐదు రోజులపాటు పూజలను అందుకున్న గణనాథుడిని 11వ తేదిన బుధవారం రోజు కైప చెరువు నందు నిమజ్జనం చేయవలెనని కమిటీ వారు సూచించారు. కావునా పట్టణ మరియు గ్రామాల్లో మండపాల యందు వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించే వారందరూ కేంద్ర కమిటీ వారి దగ్గర మీ పేరు నమోదు చేయించుకోవాలని అలాగే ఒక్కొక్క విగ్రహం నుండి ఐదు మంది పేర్లతోపాటు వారి ఆధార్కార్డు జిరాక్స్ తీసుకుని రావాలన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని కమిటీ వారు సూచించారు. ఈ మేరకు వీలైనంత వరకు మట్టి విగ్రహాలను ప్రోత్సహించి ఏర్పాటు చేయాలని అలా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసిన వాటిలో మూడు విగ్రహాలను కమిటీ వారు సెలెక్ట్ చేసి ప్రథమ బహుమతి ఐదు తులాల వెండి, రెండవ బహుమతి మూడు తులాల వెండి, మూడవ బహుమతి రెండు తులాల వెండి నాణెలను బహుకరిస్తామన్నారు. కావునా మట్టి విగ్రహాలు మండపం నందు ఏర్పాటు చేయువారు తప్పనిసరిగా కేంద్ర కమిటీకి తెలియజేయాలని తెలియజేసిన వారి విగ్రహాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామన్నారు. విగ్రహాలు మండపాల నందు ప్రతిష్ఠించేవారు కమిటీ వారి సూచనలు మరియు పోలీస్ వారి సలహాలను అనుసరించి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. విగ్రహాలను ప్రతిష్ఠించే వారందరూ వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిన చిరునామా కొత్త బస్టాండ్ పక్కన మీ సేవా దగ్గరలో శీనయ్య కార్యాలయం నందు నమోదు చేయించుకోవాలని కమిటీ సభ్యులు తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు 9440549345, 6304428465, 9441802185 సంప్రదించాలన్నారు.

# కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు

**– ఉట్టి కొట్టడంలో యువత వేషధారణలో చిన్నారులు ఆకర్షణగా నిలిచారు**



**బేతంచెర్ల, ఆగస్టు27, ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పట్టణంలోని నంద్యాల రహదారిలో గల శ్రీకృష్ణ గోపాల బృందావనం నందు జరిగిన వేడుకల్లో చిన్నారులు, యువత పాల్గొనడంతో వేడుకలు కన్నులపండువగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి నుండి శ్రీకృష్ణుడికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి ఉట్టికొట్టే కార్యక్రమంలో యువత చురుగ్గా పాల్గొన్నారు. అలాగే మతాలకు అతీతంగా చిన్నారులకు శ్రీకృష్ణ వేషధారణ, గోపికల వేషధారణ వేయించుకుని మాతృమూర్తులు పోటీలో పాల్గొనేందుకు తీసుకురావడం జరిగింది. పలువురు చిన్నారులు వారి అభినయంతో చిలకపలుకులతో అలరించారు. ప్రతిభ చూపిన చిన్నారులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని రేపల్లెలోను కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.



# మద్యంబాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**– చట్ట వ్యతిరేక పనులు చేస్తే జైలుకు పంపుతాం ; ఎస్ఐ నాగార్జునరెడ్డి**

**గడివేముల, ఆగస్టు27, ప్రభాతవార్త;** మండలంలోని కరిమద్దెల గ్రామానికి చెందిన ఈడిగ నరసింహులు మంగళవారం ఉదయం ఇంటి వద్ద మద్యం బాటిళ్లను అమ్ముతుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేకనిఘా ఉంచామని.. ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# బాల్య వివాహాలను ప్రోత్సాహించవద్దు: సిఎస్ఐ బిషప్..

**- సీఎస్ఐ సంఘస్తులతో రాయలసీమ డయాసీస్ బిషప్ ముఖాముఖీ..**
**- క్రైస్తవ విధానాలు ఆదర్శంగా ఉండాలి..క్రైస్తవ రాజ్యాంగంపై సదస్సు..**



**కోసిగి, ఆగస్టు 27, ప్రభాతవార్త**
క్రైస్తవ చర్చిలలో పాస్టర్లు జరుపుతున్న పరిశుద్ధ పెండ్లీలో బాల్య వివాహాలను ప్రోత్సాహించరాదని, ఇరువురికి కనీస వయసుఉండాలని లేదంటే బాల్య వివాహాలు చేస్తే చర్యలు ఉంటాయని సీఎస్ఐ రాయలసీమ డయాసీస్ బిషప్ రెవరెండ్ డాక్టర్ ఐజాక్‌వరప్రసాద్ అన్నారు..దక్షిణ భారత చర్చీలకు సంబందించి రాయలసీమ నాలుగు జిల్లాలకు సంబందించి సీఎస్ఐ డయాసీస్‌కుబిషప్‌గా నియమింపబడిన రెవరెండ్ డాక్టర్ ఐజాక్ వరప్రసాద్ తొలిసారిగా కోసిగిలోని సిఎస్ఐ చర్చికి వచ్చారు..ఈ సందర్భంగాకోసిగి పరిసర ప్రాంతాలకు చెందిన సిఎస్ఐ చర్చీల సంఘపెద్ద లతో, సంఘస్తులతో ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేసారు..అనంతరం రాయలసీమ డయాసీస్ కారదర్శి సాల్మన్, కోశాధికారి మేరి కుమార్‌ల ఆధ్వర్యంలో కోసిగి సిఎస్ఐ చర్చి పెద్దల నేతృత్వంలో ఏర్పాటు చేసిన ముఖాముఖీలో బిషప్ మాట్లాడారు..భారతదేశానికి క్రైస్తవం వచ్చిన అనంతరం దక్షిణ భారతదేశంలోక్రైస్తవులంతా ఏకమై సంఘం స్థాపించడం జరిగిందన్నారు.. 1947 సంవత్సరంలో దక్షిణ భారత చర్చీలు(సీఎస్ఐ)గా ఏర్పాటుచేసి క్రైస్తవులు చర్చీలలో ప్రార్థనలు జరుపడం జరిగిందనా న్నరు.. నాటి నుండి ఈ సంఘం స్థిరపడి క్రైస్తవులను ఆదరిస్తూ విధివిధానాలకు ఆదర్శంగా ఉండేలా పాస్టర్లు ప్రార్థనలు, వాక్యం ద్వారా నడిపించేవార న్నారు.. ఇకపోతే క్రైస్తవులకు జరిగే వివాహాలలో ఇరువురు మేజరుగా ఉండాలని కనీస వయసు వధువుకు 18 సంవత్సరాలు పూర్తి ఉండాలని, వరుడికి 21 సంవత్సరాలు నిండిఉంటేనే చర్చీలలో వివాహాలు చేయాలని పాస్టర్ల్‌కు పిలుపునిచ్చారు.. ముఖ్యంగా క్రైస్తవులు తమ జీవన విధానం ఎలా మార్చుకోవాలనే విషయంపై క్రైస్తవ రాజ్యాంగం గురించి క్షుణ్ణంగా వివరించారు..సంఘాలలో ఏర్పడిన సమస్యలను ఆయా చర్చీల సంఘ పెద్దలతో, సంఘస్తులతో చర్చించి వాటిని పరిష్కారించే దిశగా చర్యలు తీసుకునేలా ప్రణాళికలను రూపొందిస్తామన్నారు..చర్చిలలో జరిగే ఆర్థిక లావాదేవీలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, ఎప్పటికప్పుడు రికార్డులను సిద్ధపరచాలన్నారు.. కోసిగిలాంటి మారుమూల పల్లెల్లో తనను ఎంతో గౌరవించి ఆహ్వానం పలికి దేవుడి పట్ల బిషప్ పట్ల ఉన్న భక్తిని చాటుకున్నారనివారి సేవలను కొనియాడారు.. అనంతరం వచ్చిన వారికి ప్రేమవిందు ఏర్పాటు చేసారు.. ఈ కార్యక్రమంలో క్రైస్తవ గురువులు, మత పెద్దలు, సంఘస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు రెండవ సమీస్టర్ 9వేల పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధం

**పగిడ్యాల, ఆగస్టు 27,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని అన్నిపాఠశాలలోని విద్యార్థులకు రెండవ విడత సెమిస్టర్ 9000 పాఠ్యపుస్తకాలు ప్రత్యేకవాహనంలో మంగళవారం మండలానికి రావడంజరిగిందనీ మండల విద్యాధికారి పి.సుభాన్ తెలిపారు. తరగతులవారిగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస ్తకాలు అందజేస్తామనీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల కొరత ఏమాత్రం లేదనీ మండల విద్యాధికారిపి.సుభాన్ తెలిపారు.

# కారుణ్య నియామకపత్రం అందజేత



**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 27, ప్రభాతవార్తః** ఎస్‌ఏపి క్యాంపులోని సిఆర్ఆర్ఎంఎంసి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తు 2020 సంవత ్సరం మే 21వ తేదిన ఏ మైఖేల్ మృతి చెందారు వారి కుమార్తె ఏ.సుధాగ్రేస్ నగర పాలకలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా నియమితులయ్యారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో మేయర్ బి వై రామయ్య ఏ.సుధాకు నియామక పత్రం అందజేశారు. విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించి సంస్థకు మంచిపేరు తెచ్చిపెట్టాలని సుధాకు మేయర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, ఆర్‌ఓ ఇశ్రాయేల్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, కార్పొరేటర్లు విక్రంసింహారెడ్డి, కృష్ణాకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్-జీపీఎస్ వద్దు.... ఓపీఎస్ ముద్దు

**- ఎస్టీయూ ఆదోని పట్టణశాఖ నాయకులు**
**- ఏకీకృత పెన ్ష పథకాన్ని తిరస్కరిస్తున్న రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు**



**ఆదోనిలీగల్, ఆగస్టు27, ప్రభాతవార్త;** యూపీఎస్-జీపీఎస్ వద్దు.... ఓపీఎస్ ముద్దు ఎస్టీయూ ఆదోని పట్టణశాఖ నాయకులు లోక్యనాయక్, రాష్ట్ర అదనపు కార్యదర్శి సి.నాగరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు సా ్థనిక నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ ఆదోని పట్టణశాఖ ఆధ్వర్యంలో సమావేశమై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూపీఎస్) ఎస్టీయూ సంఘం తిరస్కరించిందన్నారు. రెండు దశాబ్దాల క్రితం రద్దు చేసిన పాత పెన్షన్ పథకాన్నే (ఓపీఎస్) తిరిగి చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం యూపీఎస్‌ను తెరపైకి తెచ్చి ఉదోయగులను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. ఓపీఎస్ కింద 20 సంవత్సరాల సర్వీసు ఉంటే పూర్తి పెన్షన్ వచ్చేది, యూపీఎస్‌లో దానిని 25 సంవత్సరాలకు ఎందుకు చేశారు, మేము ఓపీఎస్ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు పోరాటాలు ఆపబోమని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు రాజాసతీష్, ప్రసాద్, విజయ్, ఉరుకుందప్ప, ప్రహ్లాద, నాగేష్, సుధాకర్‌బాబు, వెంకటరామిరెడ్డి, శ్రీరాములు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి



**బనగానపల్లె, ఆగస్టు27, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పట్టణంలోని సచివాలయం-5 నందు రవ్వలకొండ సమీపంలో గల ఏపీ మోడల్ బాలికల స్కూల్, మహాత్మ జ్యోతిబాపులే గురుకుల స్కూల్, బీసీ బాయ్స్‌హాస్టల్ నందు మంగళవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సి.హెచ్.శివశంకరుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ పిల్లలందరూ ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే తగిన మందులు వాడుకోవాలని సూచించారు. తగ్గకపోతే మెడికల్ ఆఫీసర్‌కు తెలియజేయాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను మరియు ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాలకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ఆరోగ్య కార్యకర్త గ్రేషమ్మ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఆశా వర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల నిర్మాణానికి సహకరించండి-హెల్పింగ్‌హ్యాండ్స్

**వెల్దుర్తి,ఆగస్టు27,ప్రభాతవార్త**



కర్నూలు రోడ్‌లో పెద్దటేకూరు గ్రామ సమీపంలోని పాండురంగస్వామి దేవాలయం వద్ద నిర్మించనున్న గోశాలకు దాతలు తమ సహకారం అందించాలని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు,ఆధ్యాత్మికవేత్త వి.యం.హరిసింహానాయుడు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో మాట్లాడుతూ సద్గురు శివాచార్య మఠాధిపతి ఎల్లప్పస్వామి ఆశీస్సులతో నూతనంగా నిర్మాణం కానున్న గోశాలకు భక్తులందరు తమ వంతుగా సహాయ సహాకారాలు అందించి కుటుంబసభ్యులతో ఆయురారోగ్యంగా ఉండాలని వేడుకున్నారు.ఇందుకు తమ వంతుగా హరిసింహానాయుడు కొంత నగదును ఎల్లప్పస్వామికి అందజేశారు.సహాయ సహాకారాలు చేయదలచిన వారు9959337109కు ఫోన్‌పే చేయవచ్చన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



**కొత్తపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్తః** వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఎంపీడిఓ మేరి, డిప్యూటి తహాశీల్దార్ పెద్దన్న సూచించారు. మంగళవారం స్థానిక బిసి బాలుర వసతి గృహాని వారు తనిఖీ చేశారు. ముందుగా పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా లేదా, విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరాతీశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిబంధనల మేరకు మెను ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిశుభ్రతతో ఉంటే ఎటువంటి రోగాలు దరిచేరవన్నారు. ఈకార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ షబ్బీర్, విఆర్వో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఆర్‌బిఐ 900 క్విజ్ -కలెక్టర్




**నంద్యాల,ఆగస్టు 27,ప్రభాతవార్త:**
రిజర్వ్ బ్యాంక్ స్థాపించి 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సంధర్భాన్ని పురస్కారించుకొని ఆర్‌బిఐ900 క్విజ్ పేరుతో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఆర్‌బిఐ దేశ వ్యాప్తంగా క్విజ్‌ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా తెలిపారు. మంగళవారం తన చాంబర్‌లో ఆర్‌బిఐ900 క్విజ్ పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులలో రిజర్వ్ బ్యాంక్ మరియు ఆర్థిక పర్యావరణ వ్యవస్థ గురించి మరింత అవగామాన కల్పించేందుకు ఈ క్విజ్ సహాయ పడుతుందన్నారు. ఆర్థిక ప్రవర్తనను పెంపొందించుకోవడం డిజిటల్ ఫైనాన్సియల్ ఉత్పత్తుల సురక్షితమైన వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. క్విజ్‌లో నాలుగు దశలు ఉంటాయని, రాష్ట్ర జెనల్, జాతీయస్థాయి ఇజేతలకు రూ.లక్ష నుండి 10 లక్షల వరకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయబడుతాయని తెలిపారు. క్విజ్‌లో పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 17 వరకు నమోదు చేసుకోవచ్చునని, ఇతర వివరాలకు లీడ్ డిస్ట్రిక్ మేనేజర్‌ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**వెలుగోడు, ఆగస్టు 27, ప్రభాతవార్తః**
వెలుగోడు మండల ప్రజాపరిషత్ సమావేశాన్ని బుధవారం ఎంపీడిఓ కార్యాలయ భవనం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీడిఓ అమానుల్లా మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈసమావేశానికి మండలస్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసి, పంచాయితీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

# సబ్సిడి పథకాలను సద్వినియోగం చేసుకొండి



**పాములపాడు, ఆగస్టు 27, ప్రభాతవార్తః** ఉద్యానశాఖలో అందుబాటులో ఉన్న సబ్సిడి పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఉద్యానశాఖ అధికారి చందన అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బానుముక్కల గ్రామంలో మిరప పంటలో ఈక్రాప్ బుకింగ్‌ను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఉద్యాన అధికారి చందన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సాగుచేసిన పంటలను ఈక్రాప్ చేయించుకోవాలని సూచించారు, ఉద్యానశాఖ దా ్వరా పండ్ల తోటలకు, కూరగాయలకు, పూల తోటలకు వివిధ రకాల సబ్సిడిలు ఉన్నాయన్నారు. అంతే కాకుండా తైవాన్ స్ప్రేయర్లు, మినీ ట్రాక్టర్లు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కే ంద్రాల్లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రిప్, స్పింకర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో బానుముక్కల ఎంపిఈఓ ముర్తుజావలి, బానకచర్ల విఏఏ ఇలియాస్, రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికుల వేతనాలు చెల్లించాలి



**కొత్తపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్తః**
స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను 15వ ఆర్థికసంఘం నిధుల నుండి చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి యేసురత్నం, ఏపి వ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, ఏపీ స్వచ్ఛభారత్ గ్రామీణ పారిశుద్ధ్య కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు స్వాములు, హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తపల్లి ఎంపిడిఓకు సిఐటియు ఆధ్వర ్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులకు 12 నుంచి 18 నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. వేతనాలు రాక కార్మికుల కుటుంబాలు ఆకలితో అలమటిస్తుంటే గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు నిధులు మంజూరైన ప్రతిసారి కార్మికులకు వేతనాలు చెల్లించకుండా తమ పనులకు బిల్లులు వేసుకుంటున్నారు. జిల్లా పంచాయితీ అధికారులు స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు చెల్ ్లించాలని సర్క్యులర్ జారీచేసినప్పటికి పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు వాటిని పక్కనపెడుతున్నారు. ఇప్పటికైనా స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను 15వ ఆర్థికసంఘం నిధుల నుంచి చెల్లించాలని లేనిపక్షంలో సిఐటియు అధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ఓబులరాజు, వెంకటేశ్వర్లు, త్యాగరాజు, రత్నమయ్య, శ్రీరాములు, చెన్నయ్య, రవిలు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలు చెంచులకు అందాలి



**కొత్తపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్తః** నల్లమల అడవుల్లో ఉన్న అదివాసి గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ప్రతి పథకం అందాలని ఐటిడిఏ కెజీ నాయక్ తెలిపారు. మంగళవారం కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు చెంచుగూడెంలో ఎంపీడిఓ మేరి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన జాతి అదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చెంచుగూడెంలలో నివసిస్తున్న చెంచు గిరిజనుల స్థితిగతులు, జీవనపరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి జన జాతి అదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదివాసి గిరిజనులకు కేంద్ర ప్రభుత ్వం నుంచి వస్తున్న ప్రతి పథకం గిరిజనులకు అందాలన్నారు. అందులో భాగంగానే ప్రతిఒక్కరికి పక్కా గృహాలు నిరి ్మంచి ఇవ్వాలి. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ప్రధాన రహదారి నుంచి వీధుల వెంట రహదారులు, విద్యుత్‌సౌకర్యం అందరికి నాణ్యమైన విద్య అందాలలన్నారు. గూడెంలలో చదువుకున్న వారికి నైపుణ్య శిక్షణా కార్య క్రమాలు అందరికి మెరుగైన ఆరోగ్యం, ఆయుష్‌మాన్ భారత్ కార్యక్రమంలో అందించాలన్నారు. ప్రతిఒక్కరికి పౌష్టికాహారం జీవనోపాధుల మెరుగుదల, సెల్‌టవర్ లేని ప్రాంతాల్లో సెల్‌టవర్‌లు ఏర్పాటుచేసి ప్రచార సాధనలు ఉండేవిధంగా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను ప్రతిశాఖ అధికారి బాధ్యతగా తీసుకొని అందించాలన్నారు. చెంచు గిరిజనులకు అందని పథకాలపై సంబంధిత అధికారులు ఆ కమిటీలో చేర్పించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ రాజునాయక్, టెక్నికల్ అసిస్టెంట్ బషిరున్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రధానమంత్రి ఆదివాసి న్యాయ మహ అభియాన్ విజయవంతం చేద్దాం

**జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి**
**కొట్టాలచెరువు గ్రామంలో బాలుర వసతి గృహ స్థల సేకరణపై పరిశీలన**

**ఆత్మకూరు,ఆగస్టు27,ప్రభాతవార్త:** సెప్టెంబర్ మొదటి వారంలో నిర్వహించబోయో ప్రధానమంత్రి ఆదివాసి న్యాయ మహ అభియాన్ కార్యక్రమాని ప్రారంభించ బోతున్న తరుణంలో శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామంలో ఆదివాసి బాలుర వసతి గృహ స్థల సేకరణ పరిశీలన చేసేందుకు మంగళవారం నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి, ఐటిడిఏ పిఓలు గ్రామాని సందర్శించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల తహాశీల్దార్ రత్నారాధిక, మండల విద్యాశాఖ అధికారి బాలాజి నాయక్‌ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నవంబర్ మొదటి వారంలో నిర్వహించే బోయో హాస్టల్ భవనం పునాది కార్యక్రమం సభను విజయవంతం చేసేందుకు సంసిద్ధత ఏర్పాట్లని పరిశీలన చేసినట్లు వివరించారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథామిక పాఠశాలను, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులను పలు మౌళిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే విద్యాబోధనతో పాటు విద్యార్థులకు క్రమ శిక్షణ ఎంతో ముఖ్యమని జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాలల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విఆర్‌ఓలు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ 14వ వార్షికోత్సవ వేడుకలు



**పత్తికొండ, ఆగస్టు 27,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని ఉప్పర వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ గుడి 14వ వార్షికోత్స వ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మంగళ వారం ఉదయం గణపతి పూజ, పంచామృత అభిషేకం, అర్చనలు అర్చకులు ప్రసాద్ స్వామి నిర్వహించగాఆ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించు కొని తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. అనంతరం కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వార్డెన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

**-ఏఐఎస్ఎఫ్ దీక్షలో నాయకుల డిమాండ్**
**-దీక్షలను ప్రారంభించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునిప్ప**



**కర్నూలు విద్య, ఆగస్టు 27, ప్రభాతవార్తః** జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కర్నూలు నగరంలో ధర్నాచౌక్ నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న అధ్యక్షతన రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగింది. దీక్షనుద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి సోమన్న, యస్ షాబిర్ బాషలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ హాస్టల్స్‌లో విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్నటువంటి మెస్, కాస్మోటిక్, ట్రంకు పెట్టెలు, మరియు ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని, మూసివేసిన హాస్టల్స్‌ను పునఃప్రారంభించాలని 27,28,29 తేదిల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల కలెక్టరేట్ కార్యాలయల ఎదురుగా నిరసన దీక్షలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో 27న నిరసన దీక్ష చేపట్టామన్నారు. అన్నక్యాంటీన్లో ఒక వ్యక్తికి రోజుకు రూ.90లు ఖర్చుచేస్తు, జైల్లో ఉన్న ఖైదీకి రోజుకు రూ.75లు కేటాయిస్తుందన్నారు. దేశానికి దశదిశా చూపే విద్యార్థులపై సవతి తల్లిప్రేమ చూపిస్తు వారిపై కేవలం రూ.33లు మాత్రమే కేటాయిస్తుందని విమర్శించారు. అదేవిధంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ నం.77ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నిరాహారదీక్షలకు మద్దతుగా వచ్చి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మీరుచేసే ప్రతి అందోళన కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లలితమ్మ చంద్రశేఖర్, శ్రీనివాసులు, శ్రీరాములు గౌడ్, బీసన్న, శ్రావణి, భారతిలు పాల్గొని మాట్లాడారు. ఈదీక్ష శిబిరంలో ఏఐఎస్ఎఫ్ ఆఫీస్ బేరర్స్ విజేంద్ర, రంగస్వామి, శరత్, వీరేష్, దస్తగిరి, శ్రీకాంత్ నగర కోశాధికారి ఆశోక్, నగర నాయకులు మధు, షాబిర్, వినయ్, కరుణాకర్, హర్ష, చరణ్, మనోజ్, మహిళా నాయకురాలు ప్రియా, సాదియా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



**కొత్తపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్తః** పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు కంటి వైద్యాధికారి షేక్‌షావలి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన ్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో కంటి పక్షోత ్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చిన్నప్పటి నుంచి కంటి పట్ల పలుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంటి లోపాలు రాకుండా పాలు, గుడ్డు, ఆకుకూర, క్యారెట్ పౌష్టికాహారాలు ఆహారంతో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించగా కంటిలోపం వున్న 18 మంది విద్యారు ్థలను గుర్తించి ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు నేత్రదానం చేసే విధానాలను వివరించడం జరిగింది. మన కుటుంబాల్లో ప్రమాదవశాత్తు ఏవరైనా మరణిస్తే మరణించిన వ్యక్తి కళ్ళను సంబంధిత కంటి వైద్యులతో కలసి 6 గంటల్లోపు కళ్ళను తీయాలన్నారు. ఒక వ్యక్తి నేత్రదానం చేస్తే ఇద్దరు వ ్యక్తులకు చూపు ఇచ్చినవారం అవుతారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మహమ్మద్ బేగ్, సిహెచ్‌ఓ బాలకృష్ణ, సూపర్‌వైజర్ గుర్రప్ప, కస్తూరి గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం, వైద్యసిబ్బంది ఉన్నారు.

# అల్ ఇండియా కోటా కింద ఐదు మందికి ఎం బి బి ఎస్ అడ్మిషన్



**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 27, ప్రభాతవార్తః**
ఎంబిబిఎస్ మొదటి సంవత ్సరం అడ్మిషన్లలో భాగంగా అల్ ఇండియా కోటా కింద కర్నూలు మెడికల్ కళాశాలలో నేడు 5 మంది విద్యార్థులు అడ్ిమిషన్ తీసుకోవడం జరిగిందని ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డా.హరిచరణ్ మంగళ వారం తెలిపారు. నిబంధనల మేరకు నీట్ పరీక్షలో ఉత్తీర్ణతలో 15 శాతం అల్ ఇండియా కోటాగా నిర్ణయించగా అందులో 37 సీట్లు కర్నూలు మెడికల్ కళాశాలలో సదరు కోటా కింద కేటాయించడం జరిగిందని అందులో నేడు 5 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు.

# వీధి లైట్లు ఏర్పాటు చేయాలి



**కొత్తపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్తః**
మండలంలోని జి వీరాపురం గ్రామంలో పాత, కొత్త ఎస్సీ కాలనీల్లో వీధి లైట్లు ఏర్పాటుచేయాలని అలాగే ఉన్న వీధి లైట్లు వెలగడం లేదని ఈసమస్య పరిష్కరించాలని ఐసా నాయకులు వర్ధన్, జాన్సన్‌బాబు అన్నారు. వారు అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్వ ర్యం లో గువ్వలకుంట్ల సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి2 నాగార్జునకు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీ వీరాపురం గ్రామంలో చాల వరకు వీధిలైట్లు వెలగకపోవడం వల్ల పాత, కొత్త ఎస్సీ కాలనీల్లో వీధి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఇళ్ళల్లోనుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళన చెందుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో విషపురుగుల సంచారం అధికంగా ఉంటుంది. రాత్రి సమయాల్లో ఇళ్ళ నుండి బయటకు వెళ్లలేకపోతున్నారని ఏవరికి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కు బిక్కుమంటూ తిరుగుతున్నారన్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుండడంతో పాటు పగలు ఎండ వేడిమి కూడ అధికంగా ఉండడంతో విషపురుగులు ఎక్కువగా వస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామ పంచాయితీ అధికారులు, సర్పంచ్ బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు ప్రజా ప్రతినిదులు స్పందించి వీరాపురం గ్రామ పాత, కొత్త ఎస్సీ కాలనీల్లో వీధిలైట్ల సమస్య పరిష్కరించాలని లేకపోతే గ్రామ ప్రజలను కలుపుకొని అందోళన చేస్తామని అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఐసా నాయకులు రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల తొలగింపుపై హైడ్రామా..!

**- ఆ నాలుగు ఇళ్లు చేసిన పాపమేమిటి?**

**- నేడు అక్రమాల తొలగింపు యదావిదిగా కొనసాగుతాయా?**

**నంద్యాల, ఆగస్టు 26,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణ ంలో అక్రమాలు తొలగింపి ఎప్పుడో స్వర్గీయ భూమా నాగిరెడ్డి శాసన సభ్యులుగా ఉన్న సమయంలో తొలగించారు.తిరిగి ఇప్పుడు ప్రారంబించారు కాని తొలగింపులో హైడ్రామానా లేక అన్ని తొలగిస్తారా? నేడు అంటే మంగళవారము అక్రమాలు తొలగింపు యదావిదిగా జరుగుతుందా లేక అ నాలుగు ఇళ్లకే పరిమితము చేస్తారా అనే అనుమానము టీచర్స కాలనీ ప్రజలను పట్టిపీడిస్తుంది. నంద్యాల మున్సు పల అదికారుల ఒక అడుగు ముందుకు వేసి అక్రమాల తొలగింపున ఉ నోటీసులు జారీ చేశారు. రెండవ అడుగు ముందుకు వేసి అక్రమాల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారము చుట్టారు. దీనికి మున్సుపాల్టిలో ఉండే ప్రజలు ఎంతో సంతోషించారు. అయితే రెండుఅడుగు ముందుకు వేసి కేవలము నాల్గు ఇళ్ల ముంగిట ఉన్న వాటిని మాత్రమే తొలగించడముతో చాలా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. తొలగింపు హైడ్రామానా లేక మిగతాఇ వాటిని కూడా తొలగిస్తారా అని అంటున్నారు. శనివారము సాయంత్రము 5గంటల సమయంలో జేసి తీసుకుని వచ్చి నాల్గు ఇళ్ల ముంగిట ఉన్న అక్రమాలను తొలగించారు. దీనితో సమయంలో మించి పోయిందని 7గంటలకు వెల్లి పోయారు.అయితే అదివారము, సోమవారము సెలవులు కావున పనులు అపివేశారు అయితే నేడు మంగళవారము కబట్టి తిరిగి అ క్రమాలు తొలగింపు చేస్తారా లేక అ నాలుగు ఇళ్లకే పరిమితము చేస్తారా? అలా చేస్తే అ నాల్గు ఇల్లు చేసిన పాపము ఏమిటినే వాదనలు వినిపిస్తున్నాయి. అ వార్డులో ఉండే ఒక నాయకుడు దగ్గరుండి వాటిని తొలగించారని తెలుస్తోంది.అయితే ఇక్కడ నోటీసులు ఇచ్చింది ఒకరికి కూల్చింది మరొకరివి. నోటీసులు ఇవ్వని వారి బండల పరుపులను తొలగించి ఔరా అనిపించుకుని వెల్లారు.ప్రదానంగా ఇంటి ముందు 10అడుగుల మినీ పార్కుని టచ్ కూడా చేయని సిబ్బంది. తొలగింపు సమయంలో ఇంటి యజమానులకు అదికారికి వాగ్వివాదము జరిగింది. ఈసమంలో ఇంటి యజమానిపై అదికారి అగ్రహాము వ్యక్తం చేసినట్టు తెలుస్తోందిముందు 10అడుగుటపార్కు, 10అడుగు ర్యాంప్‌ను తొలగించి





మిగతావాటిని తొలగించాలని అన్నట్టు సమాచారము.అక్కడ కౌన్సిలరు అండగా నిలబడి వాటిని తొలగించారని తెలుస్తోంది. ఇదంతా అ కౌన్సిలరు నేతృత్వంలో సాగినట్టు తెలియవచ్చింది.అ నాల్గు ఇల్ల మద య ఉన్న వాటినే తొలగించి మిగతావాటిని ఎందుకు వదిలి వేవారనే విమర్శలు వినిపిస్తున్నాయి.విమర్శలను స్వీకరిస్తారా, లేక నేడు మిగతా వాటిని తొలగించి విమర్శలకుచెక్ పెట్టు తారా?చూద్దాం

# శ్రీకృష్ణతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడం అభినందనీయం..

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్తః**
శ్రీకృష్ణతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్ సంస్థ) ప్రచారం చేయడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు నగరంలోని ఇస్కాన్ టెంపుల్ నందు శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఇస్కాన్ టెంపుల్‌లో జగన్నాధ బలదేవ, సుభద్ర మాయిలకు టీజీ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు టీజీ వెంకటేష్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ సంస్థ ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈకార్య క్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు జయప్రదం



**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 26, ప్రభాతవార్తః**
కర్నూలులోని నంద్యాల చెక్‌పోస్ట్ నందు గల దేవి ఫంక్షన్‌హాల్ పక్కన నిర్మించిన రుక్మిణి సమేత శ్రీకృష్ణుని మందిరంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు రంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా టిడిపి యాదవ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరయాదవ్ మాట్లాడుతూ యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం యాదవ నాయకులు తిమ్మయ్య యాదవ్, డా.బాల మద్దయ్య యాదవ్, లక్కీ టు నరసింహులు, అయ్యన్న యాదవ్, రాజు, రాము, రామరావు, సరస్వతీ, శైలజ తదితరులు మాట్లాడుతూ అన్ని రంగాల వారి అభివృద్ధికి ముఖ్యంగా రైతులకు వర్షాలు బాగపడి పంటలు బాగ పండుటకు యాదవులు విద్యాపరంగా, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందాలని అశిస్తు శ్రీకృష్ణ భగవానున్ని ప్రార్థించారు. శ్రీకృష్ణునికి ఊయ్యల పాటలు, ఊరేగింపు, సమావేశం, ఉట్టి కార్యక్రమం మరియు అన్నప్రసాద వితరణ నారాయణ యాదవ్‌లచే నిర్వహించడం జరిగింది.

# నీళ్లు ఉండాల్సిన చెరువులో మనం ఉండాల్సి వచ్చింది

**- మాజీ ఎంపీ బుట్టా రేణుక**

**నందవరం, ఆగస్టు 26, ప్రభాతవార్తః**
నిండికుండాలా నీళ్లు ఉండాల్సిన చెరువులో మనం ఉండాల్సి వచ్చిందని కర్నూలు జిల్లా మాజీ ఎంపీ, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జీ బుట్టా రేణుక అన్నారు. సోమవారం నందవరం మండలంలో ఏర్పాటు చేసిన చిలకలడోన, పులచింత రిజర్వాయర్ లను, తుంగభద్రనది ఒడ్డున మోటార్లను సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈసందర భంగా ఆమె మాట్లాడుతూ గురురాఘవేంద్ర ఎత్తిపోతుల ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు కొన్ని వందల ఎకరాల భూమిని సేకరించే రిజర్వాయర్‌ల నిర్మాణం చేపట్టింది అప్పటి ప్రభుత్వం.దీనిని చిలకలడోన, పులచింత స్టేజ్-1, స్టేజ్-2 ఎత్తిపోతల ప్రాజెక్టు అని దీని ద్వారా వేల ఎకరాలకు సాగునీటి అందించేవిధంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. అయితే దురదృష్టశాత్తు అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తుంగభద్రనదిలో నీరు పుష్కలంగా ఉన్నా చెరువుల్లో మాత్రము చుక్క నీరు లేని దయనీయ పరిస్థితుల్లో ఉందనా న్నరు. రైతులకు ఈరిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందుతాయి అనుకుంటే ఆది కూడ ఈవిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం జరిగాయన్నారు. ఈదొంగతనం అనంతరం కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రైతులు వేసిన పంటలకు తక్షణమే నీరు అందించేవిధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను జిల్లా కలెక్టరు ఎత్తిపోతల పథకం ఎస్ప్ స్పందించి నీరు అందించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా రైతులపై దయవుంచి అటు ప్రభుత్వం ఇటు అధికారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార ్మర్లను ఏర్పాటు చేయాలని ఆమె విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కాసిరెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ ఎల్ఎల్సి డైరెక్టరు నారాయణరెడ్డి, ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, చామలగుడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మాచాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు కిష్టప్ప, కోటేశ్వర, గాలెన్న,



సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, గోపాల్, వరదరాజు, జోహరాపురం రాంమోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఇబ్రహింపురం పురుశోత్తమ్‌రెడ్డి, శక్కెరప్ప, కొనకలదిన్నె నాగరాజు, జైపాల్‌రెడ్డి, కైరవాడి వెంకటేష్, చాంద్, నందవరం రమేష్ గౌడ్, ఎల్లా గౌడ్, మీసాల సంపత్‌గౌడ్, చాంద్, జైపాల్, మాల పంపయ్య, కనకవీడు పెద్ద వీరన్న, వెంకటరాముడు, రాయచోటి నరసింహారెడ్డి, హలహర్వి జయన్న, సావిత్రమ్మ, నాగలదిన్నె రాజా శరత్, వెంకటరాముడు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# మిట్నాల గ్రామంలో వైఎస్ఆర్ పేరుతోనే హెల్త్‌క్లినిక్

**- సచివాలయం బోర్డు పక్కనే జగన్ ఫోటో**




**నంద్యాల టెక్కె, 26 ఆగష్టు, ప్రభాతవార్త:**
తెదేపా, జనసేన, భాజపాలు కలిసి ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు చేసి 100రోజులైనప్పటికి గ్రామ సచివాలయం, హెల్త్‌క్లీనిక్ బోర్డులపై వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పేర్లతోనే కొనసాగుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా నంద్యాల మండలం మిట్నాల గ్రామంలోని హెల్త్‌క్లీనిక్, గ్రామ సచివాలయం బోర్డులు ఇప్పటికి మాజీ ముఖ్యమంత్రులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేర్లు, ముఖచిత్రాలతోనే దర్శనమిస్తున్నాయి. గ్రామ సచివాలయం వద్ద వైఎస్.జగన్ బొమ్మతో కూడిన బోర్డు ఉండగా, ఏకంగా హెల్త్ క్లీనిక్ వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ పేరుతోనే కొనసాగుతూ కింది భాగాన వైఎస్.జగన్ బొమ్మతో కూడిన బోర్డు దర్శనమిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను మాత్రమే ఉంచగలిగారు కాని సచివాలయం, హెల్త్‌క్లీనిక్ బోర్డులపై పేర్లు, ఫోటోలపై మాత్రం దృష్టి సారించలేదు. సచివాలయం, హెల్త్‌క్లీనిక్‌లో పనిచేసే అధికారులు ప్రతిరోజు విధులకు హాజరవుతున్నా ఈవిషయాన్ని గమనించకపోవడం విశేషం. పేర్లు, ఫోటోలపై ఉన్నతాధికారుల నుండి ఎలాంటి జీఓ గాని, ఆదేశాలు గాని రాలేదో ఏమో...?

# ప్రభాతవార్తకు స్పందించిన అధికారులు

**: ఆర్‌అండ్‌బి అధికారులు పిర్యాదుచేస్తే కేసు నమోదు చేస్తాం**

**: అక్రమంగా వేసిన బంకు తొలగింపు**



**ప్యాపిలి ఆగస్టు26 ప్రభాతవార్త:**
అధికారం మాదే..దౌర్జన్యంగా రోడ్డు తవ్వేసి కుళాయిలకు గుంతలు.. డివైడర్‌ను ద్వంసం చేసిన టిడిపి నాయకులు.. ప్రమాదాలు జరుగుతాయని గుంతలను నిలిపివేసిన సిఐ, రోడ్డు పక్కన అక్రమంగా బంకులు వేస్తున్న తెలుగు తమ్ముళ్ళు..అధికారం వచ్చిన



మూడు నెలలకే దౌర్జన్యాలంటున్న ప్రజలు అన్న ప్రభాతవార్త కథనంపై డోన్ డిఎస్పీ శ్రీనివాసులు స్పందించారు. ప్యాపిలి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోళాయి కోసం ఆర్‌అండ్‌బి రోడ్డును తవ్వడం, డివైడర్‌ను పగులకొట్టడంపై ఆర్‌అండ్‌బి అధికారులు పిర్యాదు చేస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు పక్కన అక్రమంగా వేసిన బంకును తోలగించామని పేర్కొన్నారు. ప్రజా జీవనానికి ఆటంకం కలిగించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను ద వ్యంసం చేయడం నేరమని గుర్తు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. కుళాయి కోసం ఆర్‌అండ్‌బి రోడ్డును తవ్వడం, డివైడర్‌ను తోలగించడం, అక్రమంగా బంకులు వేయడాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చిన ప్రభాతవార్తను ప్రజలు అభినందించారు. ఈ సమావేశంలో ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, డోన్ రూరల్ ఎస్సై రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పనుల్లో అలసత్వం వహించద్దు

**- బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి**



**తుంగభద్ర(మంత్రాలయం),ఆగస్టు 26,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మంత్రాలయంరోడ్(తుంగభద్ర) రైల్వే స్టేషన్‌లో జరుతున్న పనుల్లో అధికారులు అలసత్వం వహించరాదని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.సోమవారం రైల్వే అధికారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం పుణ్యక్షేత్రానికి ప్రతినిత్యం వందల సంఖ్యలో భక్తులు రైళ్ళలో వస్తుంటారన్నారు.ప్రయాణికులకు,భక్తులకు రైల్వే స్టేషన్‌లో మౌళిక వసతుల కల్పణకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.3 కోట్లు మంజూరు చేసిందన్నారు.రైల్వే స్టేషన్‌లో తాగునీరు, ఆర్‌ఓప్లాంట్, ఆహార నాణ్యత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అదేవిధంగా కోసిగి రైల్వే స్టేషన్ సమీపంలో ఫ్లైఓవర్ వంతెన ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు గుంతకల్ సిసిఐ జాఫర్‌ఖాన్,ఎలక్ట్రికల్ ఎస్ఎస్ఈ ఎండి ఇర్ఫాన్, ఐఓడబ్ల్యు తేజేశ్వర్‌రెడ్డి,టెలికాం జెఈ వాష్నిక్ బిజెపి నాయకులు బంగారయ్య,శ్రీరామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోలీసుల సేవలు అందించడంలో ముందుంటాం

**: మట్కా, నాటుసారా, గంజాయి, బెల్టుషాపు, రేషన్ మాఫియాపై నిఘా**

**: రాత్రి సమయంలో ప్రతిరోజు వాహనాల తనిఖీలు : డిఎస్పీ రామాంజి నాయక్**



**ఆత్మకూరు,ఆగస్టు26,ప్రభాతవార్త:** పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి పోలీసు సేవలు అందించే విదంగా ముందుంటామని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి ఆర్.రామాంజి నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతిభద్రతలపై పట్టుసాదించే విదంగా పోలీసులు పనిచేస్తామని అన్నారు. ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాసే అక్రమార్కులపై ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నాటుసారా, మట్కా, రేషన్ మాఫియా, గంజాయి వంటి ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని తెలియజేశారు. నందికొట్కూరు, ఆత్మకూరు సర్కిల్ పరిధిలో ప్రతి రోజు రాత్రి సమయంలో తనీఖీలు నిర్వహిస్తామన్నారు. మైనర్ బాలురు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కేసులు తల్లిదండ్రులపై పెడతామని హెచ్చరించారు. వ్యబిచార గృహాలు, సైబర్ క్రైమ్, జూదం ఆత్మహత్య కేసులు త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలో జరిగే ఆసాంఘిక కార్యక్రమాలపై గ్రామ ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఇంచార్జీ ఎస్ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి వచ్చిన దొంగకు నిరాశ

**- పాత ట్రంకు పెట్టెను గుర్తించకపోవడంతో రూ.8లక్షలు సేఫ్**

**బనగానపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని సబ్ పోస్టాఫీస్‌లో దొంగలు పడి డబ్బులు కనిపించకపోవడంతో నిరాశ పడి వెళ్లిపోయిన సంఘటన చోటు చేసుకుంది. అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని సబ్ పోస్టాఫీస్‌కు శనివారం సెలవు కావడంతో ఖాతాదారులు డిపాజిట్ చేసిన రూ.8.16లక్షల నగదు ఆఫీస్‌లోనే ఉంచడం జరిగిందన్నారు. అయితే సోమవారం స్వీపర్ యధావిధిగా కార్యాలయాన్ని శుభ్రం చేసేందుకు రాగా ఆఫీస్ వెనుక ఉన్నటువంటి డోర్ తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని పోస్ట్‌మాస్టర్‌కు సమాచారాన్ని అందించడంతో ఆయన కార్యాలయానికి వచ్చి దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. దొంగలు పడినట్లు గుర్తించిన పోలీసులు కర్నూలు నుంచి డాగ్‌స్క్వాడ్, నంద్యాల నుంచి క్లూస్ టీమ్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బంది ఆఫీస్‌లోకి వెళ్లేసరికి పాత ట్రంకు పెట్టెలో ఉన్నటువంటి రూ.8.16లక్షల నగదు అలానే ఉందని తెలిపారు. ఫోస్టాఫీస్‌లో దొంగలు పడిన విషయం వాస్తవమని, నగదు కోసం దొంగ అన్ని చోట్లు శోధించినట్లు సీఐ తెలియజేశారు. పాతట్రంకు పెట్టెలో నగదు ఉండకపోవచ్చని భావించి దానిని చూడకుండా దొంగ వెళ్లిపోయినట్లు సీఐ తెలిపారు. పట్టణ ప్రజలు ఎవరైనా బయట ఊర్లకు వెళ్లినప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచుకోకూడదని ఆయన తెలపడం జరిగింది. అలా ఊర్లకు వెళితే స్తానిక పోలీసులకు సమాచారం అందిస్తే వారి ఇంటి పై పోలీసుల నిఘా ఉంచుతామని సీఐ కృష్ణయ్య యాదవ్ తెలియజేశారు.



# యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి



**బనగానపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను సోమవారం నంద్యాల జిలా ్ల కలెక్టర్ జి.రాజకుమారి దర్శించుకున్నారు. ముందుగా కలెక్టర్ ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తదనంతరం కలెక్టర్‌చే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. తదనంతరం ఆలయ అర్చకులు కలెక్టర్‌కు స్వామివారి తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి జ్ఞాపికను అందించి వేద ఆశీర్వచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, చిన్నా, దేవుడు, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్, యాగంటిపల్లె బండి మౌళీశ్వరరెడ్డి, నాగిరెడ్డి, శేఖర్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఉమామహేశ్వరస్వామికి పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్స వాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రతే ్యక పూజల అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్స వమూర్తులను అందంగా అలంకరించి పల్లకి



నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర ్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న టిప్పర్ల సీజ్



**ప్యాపిలి ఆగస్టు26ప్రభాతవార్త:** ప్యాపిలి మండలంలోని నల్లబల్లి కొండల నుండి అనుమతులు లేకుండ అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు సిఐ వెంకటరామిరెడ్డి తెలిపారు. అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న ఐదు టిప్పర్లను స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించామని పేర్కొన్నారు. అక్రమంగా గ్రావెల్‌ను తరలించడం చట్టరీత్యా నేరమని, కేసులు నమోదు చేస్తామని, ప్యాపిలి సర్కిల్‌లో ఎటువంటి అనుమతులు లేకుండ గ్రావెల్‌ను తరలించే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ రవాణ సమాచారాన్ని ప్రజలు అందించి పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

# క్రాస్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కుల నీటి విడుదల

**పాములపాడు, ఆగష్టు 26, ప్రభాతవార్తః**
పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ వద్దకు 30 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుంచి జిఎన్ఎస్ఎస్ కాల్వకు 14 వేల క్యూసెక్కులు, వెలుగోడు జలాశయానికి వెళ్లే తెలుగుగంగ ఉప కాల్వకు 11 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్‌చానల్ కాల్వకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర సోమవారం వెల్లడించారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీచేసిన ఎమ్మెల్యే విరూపాక్షి

**- నూతన భవనాల కోసం కృషి చేస్తానన్న ఎమ్మెల్యే**

**ఆలూరు రూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో హట్టిబెళగల్ రోడ్డులోని గురుకుల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి సోమవారం తనిఖీ చేసి విద్యావిధానం పై స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆలూరులో గిరిజన బాలికల పాఠశాలను ఇటీవలే అధికారులు తుగ్గలికి తరలించాలని చూడగా విద్యార్థు ల తల్లిదండ్రులు అడ్డుకున్నారు. దీని పై జిల్లా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. గిరిజన బాలికల పాఠశాలకు నూతన భవనాల మంజూరుకు నిధులు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు ఏదైనా



సమస్య ఉన్నా నేరుగా తనకే ఫోన్ చేయవచ్చునని ఎమ్మెల్యే వారికి ఫోన్ నంబర్ ఇచ్చారు. అనంతరం వంట మనుషుల కమిటీ వర్కర్స్ ఏళ్ల తరబడి ఇక్కడే మెస్ విధానంలో చాలిచాలనీ వేతనంతో వంట మనుషులుగా పనిచేస్తున్నామని ఏడాది ఒకసారి కూడా వేతనాలు ఇవ్వడంలేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తమను ఆప్కాస్ విధానంలోకి మార్పుచేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే విరూపాక్షి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే సమస్యల పై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. భోజనం గదిని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ వీరేష్, నాయకులు నాగేంద్ర, దేవరాజు, రాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.